www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 21 డిసెంబర్ 2022
5
అన్నమయ్య

మహిళలకు విరివిగా పొదుపు రుణాలు

మదనపల్లె అర్బన్: మహిళలకు విరివిగా పొదుపు రుణాలు ఇస్తున్నామని, సద్వినియోగం చేసుకోవడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఎ.కరీముల్లా అన్నారు. స్థానిక 14వ వార్డులోని మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. కరీముల్లా బాధ్యతలు చేపట్టడంపై మహిళా సంఘాలు, వార్డు కౌన్సిలర్ షేక్ షబానాతో కలసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళ అభివృద్ధి చెందడం ద్వారానే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క మహిళా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

కరీముల్లాను సన్మానిస్తున్న కౌన్సిలర్ షబానా

'కొప్పర్తి'కి పారిశ్రామిక సొబగులు!

- రూ.222 కోట్లతో మౌలిక వసతుల కల్పన
- కార్గోగతిశక్తి టెర్మినల్, నీటిపైప్‌లైన్, స్టోరేజీట్యాంక్ ఏర్పాటు
- రూ.212 కోట్లతో జిఎన్ఎస్ఎస్ ఫేజ్-1 పనులు
- 23, 24వ తేదీల్లో సిఎం జగన్ శంకుస్థాపనలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఎట్టకేలకు జిల్లా పారిశ్రామికాభివృద్ధి ఊపందుకోనుంది. ఆసియాలోనే గుర్తింపు పొందిన కొప్పర్తి పారిశ్రామికవాడలో మౌలిక వసతుల కల్పనకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. మూడేళ్లుగా కొప్పర్తి పారిశ్రామిక వాడలో పరిశ్రమల ఏర్పాటు కు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్న సంగతి తెలిసిందే. మౌలిక వసతుల లేమి పరిస్థితుల కారణంగా ఊగిస లాడుతున్న పరిస్థితి దాపరించింది. ప్రభుత్వం కొప్పర్తి పారిశ్రామికవాడలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించింది. పరిశ్రమల ఏర్పాటులో కీలకమైన భూముల అభివృద్ధి, నీటి వనరులు, పర్యావరణ అనుమతుల లభ్యతే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ నెల 23, 24వ తేదీల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జిల్లా పర్యటనలో భాంగా కమలాపురం, పులివెందులలో రూ.665 కోట్లతో కూడిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఆదిశగా జిల్లా అధికార యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది. కొప్పర్తి పారిశ్రామికవాడ కేంద్రంగా రూ.222 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో రూ.150 కోట్లతో బ్రహ్మసాగర్ నుంచి మైదుకూరు మీదుగా ఆర్టీపీపీకి వెళ్తున్న పైప్‌లైన్ నుంచి 0.6 టిఎంసిల సరఫరా సామర్థ్యం కలిగిన పైప్‌లైన్, రూ.34 కోట్లతో ఎగ్జిక్యూటివ్ బిల్డింగ్, రూ.38 కోట్లతో స్టోరేజీ ట్యాంక్, రూ.54 కోట్లతో కార్గోగతిశక్తి టెర్మినల్ ఏర్పాటు పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. రూ.8 కోట్లతో కమలాపురం మున్సిపాలిటీలో స్ట్రాంగ్‌వాటర్ డ్రెయినేజీ, రూ.58 కోట్లతో కాంప్రహెన్సివ్ వాటర్ సప్లయ్ పనులు, రూ.8 కోట్లతో కమలాపురం-పాయసంపల్లి మధ్య ప్రత్యేక మరమ్మతులు, రూ.మూడు కోట్లతో ఖాజీపేట-కమలాపురం మధ్య రహదారి పనులు, రూ.39 కోట్లతో రైల్వే ఓవర్‌బ్రిడ్జి, రూ.82 కోట్లతో కడప-తాడిపత్రి జాతీయ రహదారిలోని పాపాఘ్నినదిపై బ్రిడ్జి పనులు, రూ.212 కోట్లతో జిఎన్ ఎస్ఎస్ ఫేజ్-1లోని ప్యాకేజీ పనులు, పులివెందులలో నిర్మించిన నూతన బస్టాండ్ పనులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. జగన్ జిల్లా పర్యటనలో భాగమైన అభివృద్ధి పనుల్లో జిఎన్ఎస్ఎస్ ప్యాకేజీ పనుల స్థాయిలో కొప్పర్తి పారిశ్రామికవాడలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం గమనార్హం. కొప్పర్తిలో పైన పేర్కొన్న మౌలిక వసతుల కల్పన పనుల్ని నిర్ణీత గడువులోపు పూర్తి చేస్తే మరిన్ని కొత్త పరిశ్రమలు వచ్చే అవకాశాలు ఉన్నాయనడంలో సందేహం లేదు.

'ఇంధన పొదుపు అందరి బాధ్యత'

ప్రజాశక్తి - రాయచోటి

ఇందన పొదుపు మనందరి బాధ్యతని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు మున్సిపల్ ఛైర్మన్ షేక్ ఫయాజ్‌బాషా అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా స్థానిక విద్యుత్ కార్యాలయం నుంచి జిల్లా ఇన్‌ఛార్జి విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వై.చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని మున్సిపల్ ఛైర్మన్ షేక్ ఫయాజ్‌బాష, డిఎస్‌పి శ్రీధర్ జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక విద్యుత్ కార్యాలయం నుంచి చెక్‌పోస్టు, ఎస్ఎన్ కాలనీ, నేతాజీ కూడలి మీదుగా బస్టాండ్ వరకు సాగింది. ఈ సందర్భంగా ఇఇ మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 20 వరకు విద్యుత్ పొదుపు వారోత్సవాలు నిర్వహించామన్నారు. విద్యుత్ పొదుపు అవగాహన కోసం వ్యాసరచన పోటీలు సదస్సులు, పెయింటింగ్స్ పోటీలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించామని చెప్పారు. ప్రతి ఒక్క విద్యుత్ వినియోగదారుడూ విద్యుత్ పొదుపుపై అవగాహన కల్గి ఉండాలని చెప్పారు. స్టార్ రేటెడ్ విద్యుత్ గృహోపకరణాలు, ఎల్ఇడి బల్బులు వంటి విద్యుత్ పరికరాలు ఉపయోగించేలా వినియోగదారులను ప్రోత్సహించాలని విద్యుత్ సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ తిరుపాల్ నాయక్, చిన్నస్వామి నాయక్ , అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, కాంటాక్ట్ కార్మికులు, డిప్లమో ట్రైనీ విద్యార్థులు పాల్గొన్నారు. **పీలేరు :** ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా స్థానిక విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయ నుండి విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులుతో కలిసి పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం వేశారు. ఇంధన పొదుపుపై పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పీలేరు సబ్ డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆపరేషన్) ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ 2001 నుంచి ప్రజలకు, వినియోగదారులకు ఇంధన పొదుపు ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడం జరుగుతోందని అన్నారు. అలాగే ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబరు 14 నుండి 20వ తేదీ వరకు ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. నేలలోంచి బొగ్గు అంతరించిపోతుందని, ఆయిల్ నిల్వలు తరిగిపోతున్నాయన్నారు. ప్రస్తుతం మనం ఇంధన పొదుపును అనుసరించకుంటే భావితరాల భవిష్యత్తు ఇబ్బందికరంగా మారుతుందన్నారు. విద్యుత్ పొదుపు గురించి విద్యార్థుల్లో అవగాహన కల్పించడానికి కోటపల్లి జడ్పీ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఇంధనాన్ని వృథా చేస్తే పర్యావరణం కలుషితమవుతుందని పేర్కొన్నారు. సోలార్ వినియోగంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ప్రజలను కోరారు. విద్యుత్ పొదుపు చేయడమంటే విద్యుత్ ఉత్పత్తి చేసినట్లేనని చెప్పారు. కార్యక్రమంలో ఏపిఎస్‌పిడిసిఎల్ పట్టణ అసిస్టెంట్ ఇంజినీరు టి.వెంకటపురుషోత్తం, గ్రామీణ సహాయ ఇంజనీరు రామ్మూర్తి, ఫోర్ మ్యాన్ జి.శ్రీనివాస కుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్ కె.రవికుమార్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ డి.లాజర్, విద్యుత్ శాఖ సిబ్బంది, కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయచోటి : ర్యాలీ ప్రారంభిస్తున్న మున్సిపల్ ఛైర్మన, డిఎస్‌పి

'సెయిల్' ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలి

- ఉక్కు సాధన ఐక్యవేదిక కడప జిల్లా అధ్యక్షులు నారాయణ

కడప డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేస్తున్న నారాయణ

ప్రజాశక్తి-కడప అర్బన్

జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఉక్కు సాధన ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి ఉక్కు పరిశ్రమ విషయాన్నీ తీసుకువెళ్లాలని డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర విభజన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీతో పాటు సెయిల్ ఆధ్వర్యంలో భారీ ఉక్కు పరిశ్రమలు నిర్మిస్తామని చెప్పిందన్నారు. రాష్ట్రం విడిపోయి ఎనిమిది సంవత్సరాలు గడిచిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రారంభించలేదని విమర్శించారు. ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న టిడిపి ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని శిలాఫలకం వేసి హంగామా చేశారని తెలిపారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం శిలాఫలకం వేసి ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదని విమర్శించారు. ప్రయివేట్ రంగంలో ఉక్కు పరిశ్రమ నిర్మించడానికి ఆమోదం తెలపడం పట్ల జిల్లాలోని నిరుద్యోగ యువత రాయలసీమ ప్రజలు తీవ్ర మనస్తాపం చెందారని పేర్కొన్నారు. ప్రయివేట్ రంగంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణ ప్రతిపాదనను వెనక్కు తీసుకోవాలని కోరారు. కేంద్రంతో చర్చలు జరిపి సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి సి.ఆర్.వి. ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎస్.ఎ.సత్తార్, గుర్రప్ప పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ వసీమ్ అక్రమ్

వ్యాధి నిరోధక టీకాతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

సకాలంలో వ్యాధినిరోధక టీకాలు వేయడం ద్వారా పిల్లలకు వ్యాధుల నుంచి రక్షణ లభించడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ జిల్లా ఎక్స్‌టర్నల్ ఆఫీసర్ డాక్టర్ వసీమ్ అక్రమ్ అన్నారు. మంగళవారం మండలంలోని చింతపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు ఏ సమయంలో టీకాలు వేయాలి, వాటి ప్రాముఖ్యత, వ్యాధుల నుంచి రక్షణ తదితర అంశాలపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం మంచూరు, తాటిగుంటపల్లి, గండబోయనపల్లి సచివాలయాలను సందర్శించి మాతాశిశు సంరక్షణ కార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్లు మానస, శ్రీవిద్య, సిహెచ్ఒ ఇందిరారాణి, సూపర్‌వైజర్లు సుధాకర్, పూర్ణమ్మ, ఎఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

నారాయణమ్మకు ఆర్ఆర్ నివాళులు

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు అయోధ్యపురం పట్టాభిరెడ్డి తల్లి నారాయణమ్మ (80) మంగళవారం మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రాయచోటి నియోజకవర్గం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి రమేష్‌కుమార్‌రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి వెంట మండల మాజీ బిజెపి నాయకుడు రాజశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు నాగేందర్ రెడ్డి. వెంకటరామరెడ్డి, భవనం వెంకటరామిరెడ్డి, మదనమోహన్, చాన్ బాషా, గంగిరెడ్డి విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటంకాల్లేకుండా చర్యలు

అర్బన్ సిఐ సుధాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో చర్యలు చేపట్టనున్నామని వైసిపి నాయకులు బేపారి మహ్మద్‌ఖాన్, అర్బన్ సిఐ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వారు మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైదానంలో ఒక పక్క జీపులు, కార్లు నిలుపుకునేందుకు స్థలం కేటాయించడంతోపాటు నిఘా కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. గతంలో ఇదే మైదానంలో వాహనాలు ఎక్కడ పడితే అక్కడ అడ్డదిడ్డంగా నిలిపేవారన్నారు. దీంతో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, క్రీడా కారులకు, ప్రజలకు సమస్యగా ఉండేదన్నారు. సమస్యను విద్యార్థులు, ఉపాధ్యాయులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలపకుండా చర్యలు చేపట్టామని తెలిపారు.

మైదానాన్ని పరిశీలిస్తున్న సిఐ సుధాకర్‌రెడ్డి

నిరసన తెలుపుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్‌పిఎస్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ వెలగచర్ల శివయ్య డిమాండ్ చేశారు. వర్గీకరణ కోరుతూ ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ వద్ద చేపడుతున్న నిరసన దీక్షలు మంగళవారానికి రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21, 22వ తేదీలలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే నిరసన దీక్షలను జయప్రదం చేయాలన్నారు. 23వ తేదీన కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. ఆ కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి నాయకులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మంద శివయ్య, వెంకటేష్, మని, సిద్ధారపు పెంచలయ్య, ఎర్రబల్లి నారాయణ, రేవూరి అఖిల్, కంటి ప్రేమ్ బాబు, జడ శివ, దండు సాయి, తేజ, మోహన్, వంశీ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులుగా భాస్కరాచారి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అఖిల భారతీయ విశ్వబ్రాహ్మణ సంఘం జాతీయ ఉపాధ్యక్షులుగా పట్టణానికి చెందిన డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి నియమితులయ్యారు. కలకత్తాలో జాతీయ అధ్యక్షులు అశ్వనీ కుమార్ శర్మ చేతులు మీదుగా భాస్కరాచారి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఐదేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. జాతీయ ఉపాధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టడం పట్ల అప్పినపల్లి భాస్కరాచారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

నియామక పత్రం అందుకుంటున్న భాస్కరాచారి

రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి మంగళవారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతుంటారని తెలిపారు. రాష్ట్రాన్ని సంక్షేమ ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్ధన్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, ప్రభుత్వ వైద్యాధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంచుతున్న జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే

నేమ్ బోర్డులేని గృహ నిర్మాణ శాఖ కార్యాలయం

గృహ నిర్మాణ శాఖ కార్యాలయం ఎక్కడ?

8 నెలలు పూర్తవుతున్నా నేమ్ బోర్డులు లేవు

ప్రజాశక్తి - రాయచోటి

గృహ నిర్మాణ శాఖ కార్యాలయం జిల్లా, ఇఇ, డిఇ కార్యాలయాలు ఎక్కడున్నాయో తెలియక ప్రజలు, లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. 2021 ఏప్రిల్ 4న జిల్లాల వికేంద్రీకరణలో భాగంగా రాయచోటిని అన్నమయ్య జిల్లాగా ఏర్పాటు చేశారు. ప్రభుత్వ కార్యాలయాన్ని మాసాపేట గుండు ఆంజనేయస్వామి ఆలయం వద్ద బాలుర గిరిజన సాంఘిక సంక్షేమ పాఠశాలలో కొన్ని జిల్లా ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. అన్ని కార్యాలయాలకు సంబంధించిన అధికారులు సూచిక బోర్డులు, కార్యాలయానికి ఎదురుగా కార్యాలయం పెద్ద పెద్ద బోర్డులను ఏర్పాటు చేసుకున్నారు. జిల్లా కేంద్రం కావడంతో గృహ నిర్మాణ శాఖకు జిల్లా పీడీ, ఈఈ, డీ ఈ, కార్యాలయాలు కింద భాగంలో పై గదుల్లో ఏర్పాటు చేశారు. కార్యాలయానికి ఎదురుగా బోర్డును ఏర్పాటు చేయకపోవడంతో వచ్చిన లబ్ధిదారులు గృహ నిర్మాణ శాఖ కార్యాలయం ఎక్కడుందో తెలియక అన్ని కార్యాలయాలు తిరుగుతూ ఇబ్బందులు గురవుతున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. తూతూ మంత్రంగా జిల్లా పీడీ కార్యాలయ డోర్ ఎదురుగా ఒక బోర్డుని ఏర్పాటు చేశారు. జిల్లాల ఏర్పాటై 8 నెలలు గడిచినా ఇంతవరకు కార్యాలయానికి ఎదురుగా కార్యాలయం ఎదురుగా బోర్డు ఏర్పాటు చేయకపోవడం శోచనీయం. కార్యాలయానికి వెళ్తే చెత్తాచెదారంతో దర్శనమిస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. జిల్లాస్థాయిలోనే గృహ నిర్మాణ శాఖ కార్యాలయం ఈ విధంగా ఉంటే ఇక కిందిస్థాయి కార్యాలయాలు ఎలా ఉంటాయోనని వాపోయారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి జిల్లా కార్యాలయం హౌసింగ్ గృహ నిర్మాణ శాఖ జిల్లా పీడీ, ఇఇ, డిఇ కార్యాలయాలకు ఎదురుగా బోర్డులను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు .

త్వరలో బోర్డు ఏర్పాటు చేస్తాం

బడ్జెట్ లేనందు వల్ల తమ కార్యాలయ వద్ద బోర్డును ఏర్పాటు చేయలేదు. ప్రస్తుతం మా కార్యాలయ డోర్‌కు ఎదురుగా బోర్డు ఉంది. త్వరలో ఇఇ, డి కార్యాలయాలకు బోర్డులు ఏర్పాటు చేస్తాం

- శివయ్య, హౌసింగ్ పీడీ, రాయచోటి.

కానిస్టేబుల్ సస్పెన్షన్

ప్రజాశక్తి-నందలూరు

నందలూరు పోలీస్‌స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న శివశంకర్‌రెడ్డి అనే కానిస్టేబుల్‌ని ఎస్‌పి హర్షవర్ధన్ రాజు ఈనెల 17వ తేదీ సస్పెండ్ చేశారు. ఈ ఏడాది నవంబర్ నెల 27వ తేదీ "గుప్త నిధుల కోసం తవ్వకాలు' అనే శీర్షికతో ప్రజాశక్తిలో వార్త ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే, వార్త ప్రచురితమైన ముందు రోజున పోలీస్ స్టేషన్‌కు గుప్తనిధులపై కొందరు రైతులు ఫిర్యాదు చేయడంతో శివశంకర్‌రెడ్డి ఆ ప్రాంతాన్ని పరిశీలించి వచ్చారు. కానీ ఈ విషయాన్ని దాచి ఉంచారు. పలు అవినీతి కార్యక్రమాలకు పాల్పడినట్లు, గతంలో కూడా ఈ కానిస్టేబుల్ వేంపల్లిలో సస్పెన్షన్‌కు గురైనట్లు సమాచారం. విచారించిన ఎస్‌పి కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు.

పోలీసులతో మాట్లాడుతున్న డిఎస్‌పి శ్రీధర్

పోలీస్‌స్టేషన్‌లో డిఎస్‌పి తనిఖీ

ప్రజాశక్తి-రామాపురం

స్థానిక పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం రాత్రి అన్నమయ్య జిల్లా డిఎస్‌పి శ్రీధర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పెండింగ్ కేసులు సంబంధించి రికార్డులను పరిశీలించారు. అనంతరం పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని ఆయన అన్నారు. వాహనదారులకు తగిన సూచనలు ఇవ్వాలని అన్నారు. ప్రమాదాలు జరిగే చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామాలలో దొంగతనాలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలన్నారు. మెనూ ప్రకారం సమస్యలు ఏమైనా ఉన్నాయని పోలీస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి సిఐ వరప్రసాద్. ఎస్ఐ కొండారెడ్డి, ఎఎస్ఐ శర్మ పాల్గొన్నారు.

టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భిక్షాటన

ప్రజాశక్తి - రాయచోటి

టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు దేవేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం బస్టాండ్ సెంటర్ వద్ద సంక్షేమ హాస్టల్ పోరుబాటలో భాగంగా 'భిక్షాటన' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. కాస్మోటిక్, మెస్ ఛార్జీలు పెరిగిన ధరలకు పెంచాలన్నారు. శిథిలావస్థలో ఉన్న వసతి గృహాల స్థానంలో కొత్తవి నిర్మించాలని పేర్కొన్నారు. అన్ని సంక్షేమ హాస్టల్లో రక్షిత మంచినీటి ఆర్ఓ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నారు. నాణ్యమైన ఆహారంతో పాటు సన్న బియ్యం కూడా అందించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో విద్యార్థులకు ఇచ్చినటువంటి బుక్స్, స్కూల్ బ్యాగ్స్, షూ, దుప్పట్లు, అందించాలని డిమాండ్ చేశారు. భిక్షాటనలో వచ్చిన డబ్బులను సిఎంఒ కార్యాలయానికి పంపిస్తామని, ఆ డబ్బులు అయినా జగన్ రెడ్డి జేబులో వేసుకోకుండా వసతి గృహాలకు వాడాలన్నారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు కటారి శివయాదవ్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి బి. సాయి ప్రతాప్, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు బ్రహ్మానందరెడ్డి, ధనాంజనేయులు, గంగాధర్, సాయి కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

పట్టణంలో భిక్షాటన చేస్తున్న టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ప్రజా సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే 'చింతల'

ప్రజాశక్తి- గుర్రంకొండ

రాష్ట్రంలోని ప్రజలందరూ ఆర్థికంగా అన్ని విధాల అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గోల్డెన్ ప్లాజా కల్యాణ మండపంలో మండల కన్వీనర్ ముక్తియార్ అలీఖాన్, యోగేంద్ర ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుం బానికి ఎటువంటి అవినీతి లేకుండా సంక్షేమపథకాలు నేరుగా వారి కుటుంబ ఖాతాలో సిఎం జగన్ బటన్ నొక్కి జమ చేస్తున్నారని చెప్పారు. సంక్షేమ ఫలాలు ప్రజలకు నేరుగా అందుతుంటే ప్రతిపక్షాలకు ఏమి చేయాలో దిక్కుతోచక ఇదేంఖర్మని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోవు ఎన్నికలలో ముఖ్యమంత్రి చెప్పినట్లు 175కు 175 స్థానాలను కైవసం చేసు కోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి సీతమ్మ, జడ్‌పిటిసి సమ్రిన్‌ముక్తియార్, అలీఖాన్, రెడ్డమ్మ కొండ చైర్మన్ నరసింహారెడ్డి, ఆర్‌బికె మండల చైర్మన్ జయచంద్రరెడ్డి, డైరెక్టర్ సాగర్, సిమెంట్ మురాష, డాక్టర్ పురుషోత్తంరెడ్డి, నల్లకాసుల శేఖర, నాయిని ఆదినారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో చేతి బోరు ఏర్పాటు

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ గాంధీ నగర్‌లో నూతన చేతిపంపు బోరును సర్పంచ్ జంబుసూర్యనారాయణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న బోరు పూర్తి స్థాయిలో చెడిపోవడంతో పాటు బోరు పనికిరాకుండా పోయిందని చెప్పారు. చెడిపోయిన పాత బోరు స్థానంలో కొత్త బోరును ఏర్పాటు చేశామని తెలిపారు. బోరు ఏర్పాటు చేయడంతో గాంధీనగర్ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

బోరును ప్రారంభిస్తున్న సర్పంచ్ సూర్యనారాయణ

నేడు మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-రాజంపేట

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో మెగా రక్తదానశిబిరం, చెట్లు నాటే కార్యక్రమం జరగనుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.ఎస్ఎంవి నారాయణ తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, ఆర్‌డిఒ కోదండరామిరెడ్డి, డిఎఫ్ఒ పి.సి.వివేక్, సోషల్ ఫారెస్ట్ డిఎఫ్ఒ నాగమునీశ్వరమ్మ, స్టెప్ సిఇఒ సాయిగ్రేష్, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ కమీషనర్ జనార్ధన్‌రెడ్డి హాజరవుతారని కళాశాల వైస్‌చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి వెల్లడించారు.

అంబేద్కర్ విగ్రహం ఎదుటు నినాదాలు చేస్తున్న బాస్ సభ్యులు

ఘనంగా బాస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - బి.కొత్తకోట

పట్టణంలో భారతీయ అంబేద్కర్ సేన (బాస్) 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జ్యోతి చౌక్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాణాసంచా పేల్చి, కేకు కట్ చేసి జెండా ఆవిష్క రించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల పక్షాన బాస్ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో బాస్ బలీయమైన శక్తిగా ఎదుగుతోందని కితాబునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జిల్లాఉపాధ్యక్షులు సచిన్, జిల్లా కార్యదర్శి సింగన్న, మండల అధ్యక్షుడు పలకవెంకటేష్, నక్క మహేష్, సబ్జీ కొగరమాధవ, గంగాద్రి, వెంకీ, రాజు, వెంకటేష్, జయకుమార్, నాగరాజు, కది రప్ప, లక్ష్మీ నారాయణ, నరసింహులు, మధు, నరేంద్ర, సంగప్ప, ఆది పాల్గొన్నారు. **పీలేరు :** భారతీయ అంబేద్కర్ సేన 10వ వార్షికోత్సవాన్ని పీలేరులో ఘనంగా నిర్వహించారు. భారతీయ అంబేద్కర్ సేన నాయకులు పీలేరు పట్టణంలోని శ్రీలక్ష్మి వృద్ధాశ్రమంలో కేక్‌కట్ చేసి, వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు ముల్లంగి కృష్ణయ్య, ఆరుమడకల నాగరాజ, ఎర్రబెల్లి మల్లికార్జున, తంగెళ్ల నాగేంద్ర, హరిబాబు, కేశవ, పాల్గొన్నారు.

ఎర్రచందనంపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వినోద్ కుమార్

అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు

లక్కిరెడ్డిపల్లి : ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పని ఎస్ఐ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాలెంగొల్లపల్లిలోని ఎర్రచందనం పాత నిందిదులకు కౌన్సిలింగ్ ఇచ్చి హెచ్చరికలు జారీ చేసినట్టు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరు ఉన్నత విలువలతో జీవించాలని, చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకుండా ఉండాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాంప్రసాద్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE OF KUPPAM
O.S. NO. 20 OF 2022

BETWEEN:
State Bank of India, Kamathamur Branch Kuppam. ...Plaintiff
AND
1. Theegala Sarath Kumar
2. Smt. P. Ramanamma. ...Defendants

SUMMONS TO DEFENDANT NO. 2

Smt. P. Ramanamma wife of late P. Seenappa aged 62 years, D. No. 5-360-B,Krishna Vidyalaya Street, Madanapalli. Ph: 7702546106.

The plaintiff has filed a suit against you for partition, you are here by summoned to appear in this court in person or by a plecader duly instructed, and able to answer all material questions relating to the suit, on 28/12/2022 at 10-30 o'clock, to answer the claim; and as the day fixed for your appearance is appointed for the final disposal of the suit, In default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence.

//By order of court//
K. UDAYA KUMAR
ADVOCATE,
KUPPAM-517 425, A.P. PH: 9440449496.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి - కడప

ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందిన వైసిపి నాయకులు ఈశ్వరయ్య జ్ఞాపకార్థం వారి స్నేహితులు సుబ్బారెడ్డి, కొడుకులు శంకర్, శివ కుమార్‌ల ఆధ్వర్యంలో మంగళవారం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన నగర మేయర్ సురేష్ బాబు చేతుల మీదుగా పేదలకు అన్నదానం చేశారు.

మాదకద్రవ్యాలతో జీవితాలను చిత్తు చేసుకోవద్దు : డిఎస్‌పి

ప్రజాశక్తి-కురబలకోట

విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను చిత్తు చేసు కోవద్దని మదనపల్లె డిఎస్‌పి కేశప్ప విద్యార్థులకు పిలుపునిచ్చారు. మంగళవారం అంగళ్ళు లోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ముడివేడు పోలీస్ విభాగము వారు యాంటీడ్రగ్‌పై అధ్యాపకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థల్లో డ్రగ్స్ నిరోధకముపై ఫ్లెక్సీలను, పోస్టర్‌లను ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యార్థుల్లో చైతన్యం తెచ్చి మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాలని చెప్పారు. మాదకద్రవ్యాల వైపు విద్యార్థులు మొగ్గు చూపకుండా ఉండేందుకు వాళ్లను మానసికంగా సిద్ధం చేయడానికి అవగహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. డ్రగ్, స్మోక్, డ్రికింగ్ వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎస్. విజయభాస్కర్ చౌదరి మాట్లాడుతూ తమ కళాశాల తరుపున డ్రగ్ నిర్మూలనకు కావలసిన అన్ని కార్యక్రమాలను చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాదెళ్ల ద్వారకానాథ్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్, మదనపల్లె రూరల్ సిఐ శివాంజినేయులు, ఎస్ఐ సుకుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు. **కలకడ :** మండల కేంద్రమైన కలకడ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలు సేవించడం పై కలకడ ఎస్ఐ తిప్పేస్వామి అవగాహన సదస్సు నిర్వహించారు. గుట్కా, తంబాకు, పొగాకు లాంటివి రుచిని ఆస్వాదించడానికి వాడి తర్వాత వాటికి పూర్తిగా బానిసై ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దని సూచించారు. కార్యక్ర మంలో ప్రిన్సిపల్ మలంగ్‌షావలి, ఉపాధ్యాయులు, పోలీసుసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తున్న డిఎస్‌పి కేశప్ప

టిడిపి హయాంలోనే అభివృద్ధి

లక్కిరెడ్డిపల్లె : ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి నాయకులు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లె

దూరదృష్టి కలిగిన చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ టిడిపి ఇంచార్జి రమేష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లిలో ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలను వైసిపి ప్రభుత్వం నిలువునా దోచుకుంటుందని, నిత్యవసరకులు, పెట్రోలు, డీజిల్ కరెంట్ చార్జీలు అధికంగా పెంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబు తారని అన్నారు. కార్యక్రమంలో చెంద్రాయుడు, సర్పంచ్ మోహ న్‌రెడ్డి, షఫీ నాయక్, ముక్తార్, అమీర్‌బాషా,ఖాదర్‌వలీ, రవి రెడ్డి సుబ్బ రాయుడు, ఫక్రుద్దీన్, శివా రెడ్డి, పీర్, సర్పంచు లక్ష్మీ నారాయణ, జిలానిభాష, హరినాథరెడ్డి, కె.నాగిరెడ్డి, వెంకటరమణ, మన్సూర్ భాష పాల్గొన్నారు. **కురబలకోట :** మండలంలోని ముదివేడు బస్టాండ్ నందు ఇదేంఖర్మ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు గురవారెడ్డి, మండల అధ్యక్షుడు వై.జి సురేంద్ర, తెట్టు రెడ్డిశేఖర్, జంగా ఎల్లారెడ్డి, వై.జి.రమణ, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డి, భూమిరెడ్డి, డి.ఆర్ వెంకట రమ ణారెడ్డి పాల్గొన్నారు. **నందలూరు :** టిడిపి మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బ య్య, మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, టిఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణు గోపాల్ ఆధ్వర్యంలో ఇదేంఖర్మ రాష్ట్రానికి నిర్వ హించారు. కార్య క్రమంలో నందలూరు సర్పంచ్ మొడపోతుల రాము, ఎస్‌సి సెల్ నియోజవర్గ అధ్యక్షులు జ్యోతిశివ, తెలుగు యువత నియో జక వర్గ ప్రధా నకార్యదర్శి గుండు సురేష్, గంధం గంగాధర్, వరదయ్య, ముద్ద నూరు శంకర్, రాజా , భాష, సూరి పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** పట్ట ణంలోని పలువీధుల్లో టిడిపి ఆధ్వర్యంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిం చారు. కార్య క్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీని వాసులు, గంజి మోహన, ఎం.డిమస్తాన్, కన కంటి ప్రసాద్, సుకు మార్, షమీవుల్లా, ఆది నారాయణ పాల్గొన్నారు. **పీలేరు:** రాష్ట్రంలోని పేదలకు పట్టెడన్నం పెట్టిన రోజే వారికి నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్లని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకర్గం ఇంచార్జి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. రాజంపేట పార్లమెంట్ నియోజ కవర్గ కార్యని ర్వాహక కార్యదర్శి కుప్పం రవిచంద్రారెడ్డి అధ్యక్షతన కెవిపల్లి మండలంలోని నూతన కాలువ, మద్దిపట్లవారిపల్లి, కంభం వారిపల్లిలో జరిగిన ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాలకు కిషోర్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. కార్య క్రమంలో మండల అధ్యక్షురాలు గీతమ్మ, గాలి సుధాకర్ నాయుడు, రాజంపేట పార్లమెంటు కార్యదర్శి రాజశేఖర్ నాయుడు, చిన కంపల్లి రెడ్డి శేఖర్ నాయుడు, నూతన కాలువ వెంకటేశ్వర రావు, రెడ్డెప్పరెడ్డి, మోటుపల్లి వాండ్లపల్లి రమణా రెడ్డి, దిగువ వగళ్ల సురేంద్ర రెడ్డి, తూపల్లి ఇరగం రెడ్డి, మాజీ ఎంపిపి వెంకట రెడ్డి, రమణ, రాంబాబు, అశోక్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షిద్దాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటి నీరుపోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ పుట్టిన రోజులు, పెళ్లి రోజులకు కేక్‌లు కట్ చేయడం వంటి కార్యక్రమాల వలన ఉపయోగం లేదని, మొక్కలు నాటడం, రక్తదానం చేయడం, అన్నదానం చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఒ షబ్బీర్ అహ్మద్, ఆర్‌బికే చైర్మెన్ నీళ్లభాస్కర్, ఉపసర్పంచ్ కేశవ రెడ్డి, మైనార్టీ నాయకుడు అబ్దుల్ కలీం తదితరులు పాల్గొన్నారు. **కలకడ :** మంగళవారం మండలంలోని బాటవారిపల్లి పంచాయతీ కెమాదిగపల్లె ప్రాథమికపాఠశాల, బిసి బాలురు వసతిగృహంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ చేపట్టారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణయ్య, వార్డెన్ సుబ్బరామయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** ఎంపిపి నరసింహులు, సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్ రెడ్డి, ఆర్‌బికె చెర్మన్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు నిమ్మనపల్లి జడ్పీహైస్కూల్ ఆవరణంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి జయప్రకాశ్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్‌రఫీ, సర్పం చులు ఉషారాణి, సుబ్రమణ్యం పాల్గొన్నారు. **కలికిరి :** కలికిరి శాఖ గ్రంధాలయంలో పాఠకులతో కలిసి గ్రంధాలయ అధికారి విజయకుమార్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠకులు రామకృష్ణయ్య, లైబ్రరీ సిబ్బంది పాల్గొన్నారు. **రాయచోటిటౌన్ :** రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డ్ ఆవర ణంలో మున్సి పల్ వైస్ ఛైర్మన్ ఫయాజూర్ రహ మాన్ ఆధ్వర్యంలో 300 మొక్కలు , ప్రభుత్వ బాలి కల జూనియర్ కళాశాలలో 100 మొక్కలను నాటారు. కార్యక్ర మంలో వక్ బోర్డ్ డైరెక్టర్ నిసార్ ఆహ్మద్, మదనపల్లె నియోజక వర్గ ఇంచార్జి హబీబ్‌ఖాన్, ఏరియా ఆసుపత్రి మెంబర్ బేపారి మహమ్మద్ ఖాన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేష్, అన్వర్‌బాషా, పిఆర్‌టియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘ చైర్మన్ కొండూరు శ్రీనివాసరాజు, కౌన్సిలర్లు అల్తాఫ్, ఆసిఫ్ అలీ ఖాన్, ఈశ్వర్ ప్రసాద్, రహమత్ హుసేన్, గౌస్ ఖాన్, కొలిమిచాను, రవ్వక్ హుస్సేన్, వైసిపి నాయకులు రవి, శ్యామ్, ఇర్ఫాన్, రియాజ్, బుజ్జిబాబు, నాయక్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే చింతల

ఆత్మహత్యకు యత్నించిన మహిళను కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరానికి చెందిన వి.యశోదమ్మ అనే మహిళ కుటుంబ సమస్యలతో విసిగి వేసారి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకునేందుకు ఊటుకూరు సమీపంలోని రైల్ ఓవర్ బ్రిడ్జి వద్దకు చేరుకుంది. మహిళ ఆవేదనతో పట్టాలపై వెళ్తుండడంతో స్థానికులు గుర్తించి వెంటనే డయల్ 100 కు సమాచారం అందించి అప్రమత్తం చేశారు. ఊటుకూరు సమీపంలో విధుల్లో ఉన్న బ్లూ కోల్ట్ సిబ్బంది తక్షణం రంగంలోకి దిగి మహిళను గుర్తించి సురక్షితంగా కడప తాలూకా పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. జీవితంపై విరక్తితో క్షణికావేశంలో ప్రాణాలు తీసుకోవాలన్న యశోదమ్మను వేగంగా స్పందించి కాపాడి మనోధైర్యాన్ని కల్పించిన బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ వై.ఓబులేసు, హోమ్ గార్డు బి.సంతోష్ దీపక్‌ను ఎస్‌పి అన్బురాజన్ ప్రత్యేకంగా అభినందించారు. నగదు రివార్డు ప్రకటించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై ఉన్న నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచారన్నారు. మున్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు.

25న బంజారా సంఘం సమావేశం

ప్రజాశక్తి- కడప అర్బన్

ఈ నెల 25న వైఎస్ఆర్ ఆడిటోరియంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు డాక్టర్ శివానాయక్ తెలిపారు. మంగళవారం సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ వెంకట సుబ్బయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి సభ్యులు హాజ రుకావాలని పిలుపునిచ్చారు. నూతన సభ్యులను ఎన్ను కుంటారని తెలిపారు. కార్య క్రమానికి ముఖ్య అతి థిగా డాక్టర్. డి.టి. నాయక్, జగ న్నాద్ రావు, ఎస్.చిన్న రాముడు, ఇతర అధి కారులు హాజ రవు తారని చెప్పారు. బం జారాల ఐక్యత కోసం, వారి అభివృద్ధి, ఇతర విషయాలను చర్చి ంచే అవకాశం ఉందని అన్నారు. కార్య క్రమంలో వెంకట స్వామి నాయక్, రమేష్ నాయక్, నాగేశ్వర్ నాయక్, కృష్ణ నాయక్, సి.వి. రమణ, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

ఎఎస్‌డబ్ల్యూఒను సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రొద్దుటూరు పట్టణంలోని ఎస్‌సి బాలుర వసతిగృహంలో బి.ఫార్మసి చదువుతున్న విద్యార్థి ఆంజనేయ అనే విద్యార్థి మృతికి కారణమైన సాంఘిక సంక్షేమ శాఖ బాలుర కళాశాల ఇన్‌ఛార్జి వసతి గృహ అధికారి నాగరాజు నాయక్, ఎస్‌డబ్ల్యుఒగురు ప్రసాద్ ను అధికారులు స్పందించి సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ వసతి గృహ అధికారులు విధులకు హాజరు కావడం లేదని చెప్పారు. మృతుడు ప్రొద్దుటూరు పట్టణంలోని వైఎంఆర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న అపార్ట్మెంట్ నుంచి చనిపోయాడని, బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకన్న, పిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, ఎపి ఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు జయవర్ధన్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్, ఆర్ఎస్ యు నగర అధ్యక్షుడు తరుణ్ పాల్గొన్నారు.

నూతన భవన నిర్మాణానికి కృషి

ప్రజాశక్తి - కడప అర్బన్

వైవీయూ విసి మునగల సూర్యకళావతి సహకారంతో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం స్థల సేకరణ, నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తామని రిజిస్ట్రార్ వై.పి.వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా మంగళవారం భాషా పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన రాజు, పరిశోధన కేంద్రం సిబ్బంది, పాఠకులు కలసి కులసచివులను శాలువలు, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, డాక్టర్ చింతకుంట శివారెడ్డి, గ్రంథపాలకులు ఎన్.రమేశ్‌రావు, జి.హరిభూషణ రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్. వెంకటరమణ, మౌనిక, సిబ్బంది సి.నీలకంఠేశ్వర్, పి.చంద్రకిశోర్, సుబ్రహ్మణ్యం, రాణి, పలువురు పాఠకులు పాల్గొన్నారు.

గడప గడపకూ కార్యక్రమంలో 'చింతల'

ప్రజాశక్తి-గుర్రంకొండ

మండలంలోని శెట్టివారిపల్లి పంచాయతీలో మంగళవారం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి బడుగు బలహీన వర్గాలకు పార్టీలకు అతీతంగా అందిస్తున్న నవర త్నాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు, నాయకులు చూడాలని సూచించారు. కార్యక్రమంలో అప్పల, ఎస్.వి.రమణ, మస్తాన్‌రెడ్డి సురేంద్ర, మాజీసర్పంచ్ కుమార్ పాల్గొన్నారు

'ప్రయివేట్' ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

ప్రొద్దుటూరు : ప్రయివేట్ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ప్రయివేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రాజు కోరారు. ఆ మేరకు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో దాదాపు వెయ్యి ప్రయివేట్, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలున్నాయని తెలిపారు. ఇక్కడ పనిచేసేవారికి చట్టరీత్యా వేతనాలు అందడంలేదన్నారు. పి.ఎఫ్, గ్రూప్ ఇన్సూరెన్స్, గ్రాట్యుటీ వంటివి అమలు కావడంలేదన్నారు. పాఠశాలలు సమయపాలన పాటించడం లేదని అకడమిక్ క్యాలెండర్ ప్రకారం సెలవులు ఇవ్వడంలేదని ఆయన వివరించారు. సిబ్బందిని తీసుకునే సమయంలో త్రైమెన్ కమిటీ ద్వారా సెలెక్ట్ చేసి నియామకపత్రం ఇవ్వాలనే చట్టం ఉందన్నారు. వీటిని అమలు చేయించాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన తెలిపారు. జిల్లాలో ఎక్కడా కనీస నిబంధనలు పాటించడంలేదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్న ఆర్‌పి సురేంద్రవర్మ

మోడల్ స్కూల్‌లో 'దీక్ష' శిక్షణ

ప్రజాశక్తి- పుల్లంపేట

మండల పరిధిలోని ఏపి మోడల్ స్కూల్‌లో మంగళవారం ఎంఇఒ రంగనాథయ్య ఆధ్వర్యంలో దీక్ష శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అన్నిపాఠశాల యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ట్రైనింగ్ ఆర్‌పి సురేంద్రవర్మ ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. విద్యార్థులకు వినూత్న రీతిలో బోధించాలని, ప్రతి విద్యార్థికి అర్థమయ్యే విధంగా సులభతరంగా ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో బోధించినప్పుడే విద్యార్థి తరగతి గదిలోనే ఆ సారాంశాన్ని గ్రహించి చదవడం, రాయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

27న ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని కొత్తపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 27న 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ఎంపిపి ముద్ద బాబుల్‌రెడ్డి, మండల జడ్‌పిటిసి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నట్లు ఎంఇఒ రంగనాథయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, ప్రధానో పాధ్యాయులు, సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.

చింతలేని ఆరోగ్యానికి చిరుధాన్యాలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండల పరిధిలోని ఎద్దులవారిపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ భాగం లో వాసన్ ఆర్‌వైఎస్ఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలుపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ మేనేజర్ యశోద పాల్గొని మాట్లాడారు. చిరుధాన్యాలు పంట కాలవ్యవధి, చిరుధాన్యాలలో ఉండే పోషక విలువలు గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా అధికారుల శ్రీలేఖ, సునీత, సుధా రత్న, ఏపీసిఎన్ఎఫ్ స్టాప్, పాటు రైతులు, మహిళలు పాల్గొనడం జరిగింది.

మాట్లాడుతున్న టిడిపి జాతీయ కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి

వైసిపి అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి కిషోర్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-కలికిరి

రచ్చబండ కార్యక్రమం ద్వారా వైసిపి అక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. మంగళవారం మండలంలోని మర్రికుంటపల్లి, మేడుకుర్తి, మహల్ పంచాయతీలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి పేద, మధ్యతరగతి ప్రజలపై పెనుభారం మోపు తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక, ఎర్రచందనం, మద్యం మాఫియాగా మారి కోట్లు గడిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి వారి అక్రమాలు ప్రజలకు తెలియజేయాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నిజాముద్దీన్, రాజంపేట పార్ల మెంటరీ నియోజకవర్గ చంద్రశేఖర్, మరికుంటపల్లి సర్పంచ్ రెడ్డి రామ్, మెడికుర్తి మాజీ ఎంపీటీసీ జనార్దన్ గౌడ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు అగస్తేశ్వర్, శ్రీనివాస్ వర్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

24న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

ప్రజాశక్తి - కడప

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమ ఆధారిత శిక్షణ, అవకాశాలు కార్యక్రమం ద్వారా శ్రీ సిటీలోని ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ డిఎఐకెఐఎస్‌లో ఉద్యోగాల కోసం ప్రొద్దుటూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 24న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాధికారి డి. నాగార్జున తెలిపారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు పూర్తి వివరాలకు 6300125455, 9063623706, 9542040087 నంబర్లకు ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునని తెలిపారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-కలకడ

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పట్టణంలోని మహబూబ్‌నగర్ వీధికి చెందిన షేక్ సర్ఫరాజ్ అహ్మద్ కుమారుడు తంజిల్, సోదరుని కుమారుడు షేక్‌మహమ్మద్‌లు కలసి ద్విచక్ర వాహనంలో కలకడ నుండి ఎర్రయ్యగారిపల్లికి వెళుతుండగా చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారిపై బాలయ్యగారిపల్లి పంచాయతీ ఆరిపెంటదిన్నెకు చెందిన రవీంద్ర రాయచోటి నుండి కలకడవైపు అతివేగంగా వాహనాలు నడుపుతూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తంజిల్, మహమ్మద్ లకు రక్త గాయలు కావడంతో 108 వాహనంలో చికిత్స నిమిత్తం రాయచోటికి తరలించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాన్ని కారకుడైన రవీంద్ర పై షేక్ సర్ఫరాజ్ అహ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు.

నాటుసారా నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-సుండుపల్లి

అక్రమంగా నాటుసారా తరలిస్తున్న రాయవరంకు చెందిన అయూబ్ అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి పది లీటర్లు నాటసార స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి - బి.కొత్తకోట

ఇసుకను అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసి, రెండు ట్రాక్టర్లు సీజ్ చేసినట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలి పారు. ఎస్ఐ వివరాల మేరకు సూరపువారిపల్లి పంచాయతీ, యాళగిరివారి పల్లెకి చెందిన వెంకట రమణ, రాజు అనే వ్యక్తులు తమ గ్రామ సమీపం లోని వంకలో ఇసుకను తీసి ట్రాక్టర్ల ద్వారా కర్ణా టక తరలిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. సిబ్బందితో అక్కడకి చేరుకుని నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశామని తెలిపారు. రెండుట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలిం చినట్లు స్పష్టం చేశారు.


సీజ్ చేసిన ట్రాక్టర్లు

www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 21 డిసెంబర్ 2022
5
వైఎస్ఆర్

నేటి నుంచి కంప్యూటర్ బేసిక్ పరీక్షలు

ప్రజాశక్తి - కడప

కోర్టులో జూనియర్ అసిస్టెంట్, స్టెనో, టైపిస్ట్, ఫీల్డ్ అసిస్టెంట్, ఎగ్జామినర్, కాపీ ఈస్ట్, డ్రైవర్, ప్రాసెసర్ సర్వర్, అటెండర్స్, వివిధ రకాల పోస్టుల భర్తీ కోసం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిర్వహించే కంప్యూటర్ బేస్ట్ పరీక్షలు ఈనెల 21 నుంచి జనవరి 2 వరకు నిర్వహిస్తామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. సోమమోహన్ రాజు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కోర్టులోని తన ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ వెనుక భాగాన ఉన్న నిబంధనలన్నింటిని తూచా తప్పక పాటించాలని అన్నారు. పరీక్ష నిర్వహణ షెడ్యూల్ టైమ్‌లోపు అభ్యర్థులందరూ పరీక్ష కేంద్రం లోపల ఉండాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్ హాల్ టికెట్‌తో పాటు ఒరిజినల్ ఐడి కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందన్నారు.

‘కొప్పర్తి’కి పారిశ్రామిక సొబగులు!

- రూ.222 కోట్లతో మౌలిక వసతుల కల్పన
- కార్గోగతిశక్తి టెర్మినల్, నీటిపైప్‌లైన్, స్టోరేజీట్యాంక్ ఏర్పాటు
- రూ.212 కోట్లతో జిఎన్‌ఎస్‌ఎస్ ఫేజ్-1 పనులు
- 23, 24వ తేదీల్లో సిఎం జగన్ శంకుస్థాపనలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఎట్టకేలకు జిల్లా పారిశ్రామికాభివృద్ధి ఊపందుకోనుంది. ఆసియాలోనే గుర్తింపు పొందిన కొప్పర్తి పారిశ్రామికవాడలో మౌలిక వసతుల కల్పనకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. మూడేళ్లుగా కొప్పర్తి పారిశ్రామిక వాడలో పరిశ్రమల ఏర్పాటు కు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్న సంగతి తెలిసిందే. మౌలిక వసతుల లేమి పరిస్థితుల కారణంగా ఊగిస లాడుతున్న పరిస్థితి దాపరించింది. ప్రభుత్వం కొప్పర్తి పారిశ్రామికవాడలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించింది. పరిశ్రమల ఏర్పాటులో కీలకమైన భూముల అభివృద్ధి, నీటి వనరులు, పర్యావరణ అనుమతుల లభ్యతే లక్ష్యంగా ముం దుకు సాగుతోంది. ఈ నెల 23, 24వ తేదీల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జిల్లా పర్యటనలో భాంగా కమలాపురం, పులివె ందులలో రూ.665 కోట్లతో కూడిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థా పనలు చేయనున్నారు. ఆదిశగా జిల్లా అధికార యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది. కొప్పర్తి పారిశ్రామికవాడ కేంద్రంగా రూ.222 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో రూ.150 కోట్లతో బ్రహ్మసాగర్ నుంచి మైదుకూరు మీదుగా ఆర్టీపీపీకి వెళ్తున్న పైప్‌లైన్ నుంచి 0.6 టిఎంసిల సరఫరా సామర్థ్యం కలిగిన పైప్‌లైన్, రూ.34 కోట్లతో ఎగ్జిక్యూటివ్ బిల్డింగ్, రూ.38 కోట్లతో స్టోరేజీ ట్యాంక్, రూ.54 కోట్లతో కార్గోగతిశక్తి టెర్మి నల్ ఏర్పాటు పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. రూ.8 కోట్లతో కమలాపురం మున్సిపాలిటీలో స్ట్రాంగ్‌వాటర్ డ్రెయినేజీ, రూ.58 కోట్లతో కాంప్రహెన్సివ్ వాటర్ సప్లయ్ పనులు, రూ.8 కోట్లతో కమలాపురం-పాయసంపల్లి మధ్య ప్రత్యేక మరమ్మతులు, రూ.మూడు కోట్లతో ఖాజీపేట -కమలాపురం మధ్య రహదారి పనులు, రూ.39 కోట్లతో రైల్వే ఓవర్‌బ్రిడ్జి, రూ.82 కోట్లతో కడప-తాడిపత్రి జాతీయ రహదారిలోని పాపాఘ్నినదిపై బ్రిడ్జి పనులు, రూ.212 కోట్లతో జిఎన్ ఎస్ఎస్ ఫేజ్-1లోని ప్యాకేజీ పనులు, పులివెందులలో నిర్మించిన నూతన బస్టాండ్ పనులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. జగన్ జిల్లా పర్యటనలో భాగమైన అభివృద్ధి పనుల్లో జిఎన్ ఎస్ఎస్ ప్యాకేజీ పనుల స్థాయిలో కొప్పర్తి పారిశ్రామికవాడలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధా న్యత ఇవ్వడం గమనార్హం. కొప్పర్తిలో పైన పేర్కొన్న మౌలిక వసతుల కల్పన పనుల్ని నిర్ణీత గడువులోపు పూర్తి చేస్తే మరిన్ని కొత్త పరిశ్రమలు వచ్చే అవకాశాలు ఉన్నాయనడంలో సందేహం లేదు.

‘సిటు’ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

దేశవ్యాప్తంగా ఉద్యోగ, కార్మిక వర్గాలకు, వారి పోరాటాలకు అండగా నిలుస్తున్న సిఐటియు 9వ జిల్లా మహాసభలు ఈనెల 29, 30న నగరంలో నిర్వహిస్తున్నట్లు సిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య తెలిపారు. మంగళవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభలకు వివిధ విరా ళాలు ఇచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ గఫూర్, కార్యదర్శి ఎం.బాల కాశీ హాజరవుతారని పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తోందని విమర్శించారు. కార్మికుల అశేష త్యాగాలతో, పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుగుణంగా కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి, టిడిపి కుమ్మక్కై సవరణలు చేశాయని చెప్పారు. కార్పొరేట్లు ప్రభుత్వాన్ని శాసిస్తుండడంతో కార్మికుల కష్టాలు మరింత పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి రామ్మోహన్ మాట్లాడుతూ పెట్టుబడిదారులకు సబ్సిడీ రుణాలివ్వడం, మరుసటి సంవత్సరం ఆ రుణాలను రద్దుచేస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ విధానాల వల్ల దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ తోపాటు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశం అంటాయని విమర్శించారు. విద్య, వైద్య రంగాల ప్రైవేటీకరణ వలన పేద, మధ్యతరగతి పిల్లలు చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యం పేదలకు అందని ద్రాక్షలా ఉంన్నారు. కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు సిఐటియు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. సిఐటియు బలోపేతం అయితేనే కార్మిక, ఉద్యోగ విధానాల్లో మార్పు వస్తుందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాయడమే కాక మధ్య యుగాల దోపిడీ పద్దతులను మనపై రుద్దడానికి సిద్ధంగా వున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై జిల్లా మహాసభలో చర్చించే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడానికి కడప నగరం వేదిక కాబోతుందని తెలిపారు.

‘సెయిల్’ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలి

- ఉక్కు సాధన ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నారాయణ

ప్రజాశక్తి-కడప అర్బన్

డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేస్తున్న నారాయణ

జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఉక్కు సాధన ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి ఉక్కు పరిశ్రమ విషయాన్ని తీసుకువెళ్లేందుకు డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర విభజన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీతో పాటు సెయిల్ ఆధ్వర్యంలో భారీ ఉక్కు పరిశ్రమను నిర్మిస్తామని చెప్పిందన్నారు. రాష్ట్రం విడిపోయి ఎనిమిది సంవత్సరాలు గడిచిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రారంభించలేదని విమర్శించారు. ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న టిడిపి ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని శిలాఫలకం వేసి హంగామా చేశారని తెలిపారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదని విమర్శించారు. ప్రయివేట్ రంగంలో ఉక్కు పరిశ్రమ నిర్మించడానికి ఆమోదం తెలపడం పట్ల జిల్లాలోని నిరుద్యోగ యు వత రాయలసీమ ప్రజలు తీవ్ర మనస్తాపం చెందారని పేర్కొన్నారు. ప్రయివేట్ రంగంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణ ప్రతిపాదనను వెనక్కు తీసుకోవాలని కోరారు. కేంద్రంతో చర్చలు జరిపి సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి సి.ఆర్.వి. ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎస్. ఏ. సత్తార్, గురప్ప పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కడప అర్బన్ : జిల్లాలో విద్యుత్ కార్మికుల దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కారించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం విద్యుత్ భవన్‌లో ఎస్ఇ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఇని కలవడం కోసం వెళ్లామని, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లలో ఉండడంతో సమస్యలు ఫోన్‌లో తెలియజేశామన్నారు. వినతిపత్రంలోని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. జనవరి 9 లోపు సమస్యల పరిష్కారం చేయకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డి.రమేష్, అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాసులు, కె.సురేష్ బాబు, జిల్లా కమిటీ నాయకులు నాగరత్న చారి,హరి కేశవరెడ్డి, రవిచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఆవాజ్ మహాసభలు జయప్రదం చేయండి

కడప అర్బన్ :గుంటూరులో జనవరి 8 9 తేదీలలో నిర్వహించే ఆవాజ్ రాష్ట్ర రెండవ మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చాంద్‌బాషా, ఫరూక్ హుస్సేన్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆవాజ్ జిల్లా కార్యాలయంలో మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండవ మహాసభలు గుంటూరు నగరం లాల్ జానీబాష షాదిఖానాలో ఉంటాయని తెలిపారు. మహాసభలకు దేశంలోని ముస్లిం మైనార్టీ నాయకులు, అభ్యుదయ వాదులు, కవులు, కళాకారులు హాజరవుతారని చెప్పారు. మహాసభలకు మేధావులు , అభ్యుదయవాదులు కళాకారులు,రాష్ట్రంలో ఉన్న ముస్లిం మైనార్టీలు , పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కోశాధికారి ఖాదర్ బాషా , జిల్లా కమిటీ సభ్యులు గౌస్ పీర్, మస్తాన్ ,అన్వర్ భాష ,మహబూబ్ బాషా,అబ్దుల్ రెహమాన్, బాష పాల్గొన్నారు.

గర్భిణికి కానిస్టేబుల్ రక్తదానం

ప్రజాశక్తి- పోరుమామిళ్లటౌన్

పట్టణంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో కలసపాడు మండలం మామిళ్లపల్లెకు చెందిన షాహిదాబేగం అనే గర్భిణికి అత్యవసరంగా ఓపాజిటివ్ రక్తం అవసరం కాగా ఆమె తల్లిదండ్రులు రైట్ హ్యాండ్ ఆర్గనేషన్‌ను సంప్రందించారు. వారు వెంటనే స్పందించి రైట్ హ్యాండ్ ఆర్గనేషన్ తరుపున టేకురుపేట గ్రామానికి చెందిన మీనుగ ప్రసన్న ఆంజనేయులు పోరుమామిళ్ల ఫైర్ స్టేషన్‌లో కానిస్టేబుల్ ఓ పాజిటివ్ రక్తదానం చేయించారు. సేవా సంస్థ ఫౌండర్ రసూల్ అడిగిన వెంటనే ముందుకు వచ్చి రక్తదానం చేసిన ప్రసన్న ఆంజనేయులును రైట్ హ్యాండ్ సంస్థ డైరెక్టర్ ప్రసాద్, పలువురు అభినదించారు. కార్యక్రమంలో రైట్ అండ్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అఖిల్, శీను పాల్గొన్నారు.

కువైట్ కమిటీ సభ్యుల సేవలు అభినందనీయం


ఆర్థిక సాయం అందజేస్తున్న వైసిపి కువైట్ కన్వీనర్, నాయకులు

కడప : కువైట్ ఎపి ఎన్ఆర్‌టిఎస్, వైసిపి కువైట్ కమటీ సభ్యుల సేవలు అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెన్ట్ తెలుగు సొసైటీ చైర్మన్ మేడపాటి వెంకట్, డైరెక్టర్ బి హెచ్ ఇలియాస్ అన్నారు. కువైట్ వైసిపి కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి సహకారంతో సురక్షితంగా పెంచలమ్మ తన స్వగృహానికి చేరినట్లు వారు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లి మండలం, మంగంపేటకు చెందిన పెంచలమ్మ అనే మహిళ జీవనోపాధి కోసం కువైట్‌కు వెళ్లి ప్రమాద వశాత్తూ కింద పడి చేయి విరిగి పోయి, ఇబ్బందిపడుతున్న సమయంలో కన్వీనర్ ముమ్మిడి బాలిరెడ్డి స్వదేశానికి పంపారని చెప్పారు. అను నిత్యం కువైట్‌లో తెలుగు వారికి అండగా ఉంటున్న ముమ్మడి బాలిరెడ్డికి, నాయని మహేశ్వర్ రెడ్డికి, కువైట్ ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ సభ్యులు, పార్టీ సభ్యులను అభినందించారు.

సొంతింటి కలను సాకారం చేస్తా

చింతకొమ్మదిన్నె:టీచర్ల సొంతింటి కలను సాకారం చేస్తామని గడాల బాల కృష్ణుడు పేర్కొన్నారు. కడప జిల్లా స్కూల్ టీచర్స్ సహకార గృహ నిర్మాణ పాలక మండలి డైరెక్టర్‌గా సికె దిన్నె మండలం పడిగలపల్లె పాఠశాల ఉపాధ్యాయుడు బాలకృష్ణుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడికీ సొంతింటి కలను సాకారం చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన ఎపి ఉపాధ్యాయ, ఇతర సంఘాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతోపాటు హౌసింగ్ బోర్డ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ మహాదేవరెడ్డి ఉన్నారు.

మొక్కలు మానవాళికి ఉపయోగం

ప్రజాశక్తి-కాశినాయన

మొక్కలు నాటుతున్న ఎంఎల్‌సి డి.సి. గోవిందరెడ్డి

మనం ఇప్పు డు నాటే ప్రతి మొక్కా వృక్షమై సమాజ అభివృద్ధికి సహా యపడుతుందని ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి అన్నారు మంగళవారం మండల కేంద్రమైన నరసాపురంలోని ఏపీ మోడల్ స్కూల్ ఆవరణంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకల సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపల్ సౌజన్య ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి విద్య పట్ల అపారమైన గౌరవం ఉందని విద్యార్థుల కోసం ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అనేకం ఉన్నాయన్నారు. అనంతరం ఆ పాతశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థినే విద్యార్థులు ఆయనకు పాఠశాలలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ రమణారెడ్డి, పోరుమామిళ్ల రేంజ్ ఆఫీసర్ రమణారెడ్డి, తహశీల్దార్ రామచంద్రుడు, ఎంపిడిఒ ముజఫర్‌రహీం, కలసపాడు ఎంపిపి నారాయణ, పోరుమామిళ్ల మండల ఉపాధ్యక్షులు సి. బాషా, ఎంఇఒ రఘురామయ్య, గొంటువారిపల్లె సర్పంచ్ పిచ్చిరెడ్డి, నరసాపురం వైసిపి నాయకులు హనుమంతరెడ్డి పాల్గొన్నారు. **చెన్నూరు :** మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో, మంగళవారం ఉదయం ఎంపీపీ, ఎంపిటీసీలు, సర్పంచులు, అధికారులు జగన్మోహన్‌రెడ్డి సందర్భంగా పెద్ద కేకును కట్ చేసి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహిళా ఎంపిటిసిలు మండలం ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ జి.ఎన్. భాస్కర్‌రెడ్డి, ఎంపిపి సురేష్‌యాదవ్ ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. **కడప :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకల్లో భాగంగా వైసిపి నగర మహిళా అధ్యక్షురాలు తెలుగు పులి వెంకటసుబ్బమ్మ, వైసీపీ నగర అధ్యక్షులు నారపరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కడపలోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో మహిళలకు ముగ్గుల పోటీలు, కబడ్డీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమాన్ని వైసీపీ జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ కే. సురేష్ బాబు, వైసిపిరాష్ట్ర, జిల్లా, నగర నాయ కులు, కార్పొరేషన్ చైర్మన్లు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జీలు జిల్లా, నగర అనుబంధ విభాగ అధ్యక్షులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, యువకులు, కార్యకర్తలు, మున్సిపల్ స్టేడియం సిబ్బంది పాల్గొన్నారు.

నాగార్జునరెడ్డిని సన్మానిస్తున్న బిసి సంక్షేమ సంఘం నాయకులు

బిసి కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలి

పోరుమామిళ్లటౌన్ : బిసి కమ్యూటీ భవనం ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ ప్రభుత్వ సలహాదారులు పి.నాగార్జునరెడ్డిని బి.సి సంక్షేమ సంఘం నాయకులు కోరారు. మంగళవారం నాగార్జునరెడ్డిని తన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బి.సి సంక్షేమ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.సుబ్బాచారి మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందుతున్న నాగార్జునరెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమించడం బడుగు బలహీన వర్గాలకు సంతోషకరమన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురుమూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేస్తూ, బద్వేలు నియోజకవర్గంలోని జనాభాలో సుమారు 56 శాతం బిసి కులాలు అన్నివిధాల వెనుకబడిన ఉన్నందున వారిని సమావేశాల ద్వారా చైతన్యం చేసి అభివృద్ధి చేసేందుకు బద్వేల్ పట్టణంలో పూలే బి.సి కమ్యూనిటీ భవనానికి అనువైన ప్రభుత్వ స్థలం, భవనం ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు నూనె చంద్రయ్య యాదవ్, గంగయ్య, శేఖర్, వెంకటసుబ్బయ్య, రామలక్ష్మయ్య, బద్వేలు ఆవాజ్ కమిటీ కార్యదర్శి షేక్ అన్వర్‌బాష, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ నాయబ్, హుస్సేన్ పీరా, సుభాన్, వడ్డెర సంఘం నాయకులు జయరాములు, రజక సంఘం నాయకులు బొజ్జా గురప్ప, ఎంపిటిసి గురప్ప బి.సి సంఘం నాయకులు పి.మాబు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కడప : వాహనాలు నడిపే ప్రతి వాహనాదారుడూ ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని చిన్న చౌక్ ఎస్ఐ రోషన్ తెలిపారు మంగళవారం రాయల్ రషీద్ సేవ సంస్థ వారు ముద్రించిన ట్రాఫిక్ నిబంధనల కరపత్రాలను ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ కడప జిల్లా అధ్యక్షులు రెవ. డాక్టర్ మల్లెం విజయ భాస్కర్‌తో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో ఆర్ఆర్ సంస్థ అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరిముల్లా పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎంపిపి

ప్రజాశక్తి- చెన్నూరు

మాట్లాడుతున్న ఎంపిపి సురేష్‌యాదవ్

ప్రజా సమస్యలపై ప్రజా ప్రతి నిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కరించే విధంగా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఎంపీపీ చిర్ల సురేష్ యాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభ భవనంలో ఎంపిపి చీర్ల సురేష్‌యాదవ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపేట ఎంపిటిసి దుంప నాగిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య ఉప కేంద్రంలో చిన్నచిన్న రిపేర్లున్నాయని తెలిపారు. పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ బి. చెన్నారెడ్డి స్పందిస్తూ సమస్యలన్నింటిని డిఎంహెచ్‌ఒ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్క రిస్తామని తెలియజేశారు. పట్టణంలోని 7 ,8 అంగన్వాడి కేంద్రాలలో కూడా కనీసం ఐదుగురు మించి పిల్లలు లేరని అలాం టప్పుడు వారిని వేరే పాఠశాలకు విలీనం చేయాలని ఎంపీపీ అధికా రులను సూచించారు. బస్ షెల్టర్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆయన తెలియజేశారు. హౌసింగ్ ఎఇ మేనిల్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 11 వందల 39 గృహాలు మంజూరై వివిధ స్టేజీలలో పనులు జరుగుతున్నాయని చెప్పారు. అంగన్వాడీ సూపర్‌వైజర్లు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలోని కొన్ని చోట్ల, పిల్లలకు సంబంధించి బాత్ రూములు, ఫర్నిచర్ లేవని వీటిని మంజూరు చేసే విధంగా చూడాలని ఎంపిపి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఆర్ ఎస్ఆర్ రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి, ఎంపీ డీవో జాన్ వెస్లీ, ఇఒపి ఆర్‌డి సురేష్ బాబు, ఎంపిటిసిలు దుంపనాగిరెడ్డి, పెనుమారు శ్రీలక్ష్మి, సుంకర వెంకటసుబ్బమ్మ, షేక్ సబీరా, పైడి కాలువ పుష్పలత, మండల, కో-ఆప్షన్ నెంబర్ వారిష్, సర్పంచులు సిద్దిగారి వెంకటసుబ్బయ్య, తుంగ చంద్రశేఖర్ యాదవ్, సొంతం నారాయణరెడ్డి, సుదర్శన్ రెడ్డి, పుత్త వేణుగోపాల్ రెడ్డి, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు

కడప : క్రిస్మస్ నూతన సంవత్సర సందర్భంగా జిల్లాలో కేకులు, స్వీట్లు, ఆహార పదార్థాలను తయారు చేసేవారు, విక్రయించే వ్యాపారస్తులు నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ డాక్టర్ కె. షమీం బాష తెలిపారు. కేకులు స్వీట్లు ఆహార పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో చేయాలని సూచించారు. జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో షామియానాలు వేసి కేకులు అమ్మడం ఆనవాయితీగా ఉందని, వాటిపై దుమ్ము ధూళి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యాపారస్తులకు సూచించారు.

‘సమాధి రాళ్లుగా మిగులుతున్నాయి’

కడప అర్బన్ : సిఎం జగన్మోహన్ రెడ్డి జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల శిలాఫలకాలు సమాధి రాళ్లుగా మారుతున్నాయని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి విమర్శించారు. మంగళవారం గాయత్రీ టవర్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సర కాలంలో జిల్లాలో సుమారు రూ.18 వేల కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం వేశారని తెలిపారు. కొన్ని పనులకు శంకుస్థాపనల పేరుతో శిలాఫలకం వేసిన ఎక్కడే కానీ ఒక ఇటుక వేసిన పాపాన పోలేదని పేర్కొన్నారు. ఈసారైనా ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షలు జరిపి ప్రకటించిన అభివృద్ధి పనులను త్వరగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరి ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు : విసి

కడప : చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వైవీయూ విసి ఆచార్య మునగాల సూర్య కళావతి అన్నారు. మంగళవారం కడప ప్రభుత్వ పురుషుల కళాశాల మైదానంలో వైవీయూ అంతర్ కళాశాలల అథ్లెటిక్ పోటీలు ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా హాజరైన వైవియూ వైస్ ఛాన్సలర్ ఆచార్య మునగాల సూర్య కళావతి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొట్ట మొదటిసారిగా ఈ పోటీలను నిర్వహిస్తున్న ప్రభుత్వ పురుషుల కళాశాలను అభినందించారు. వైవీయూ అత్యధిక ప్రోత్సాహకాలను క్రీడాకారులకు అందిస్తుందని తెలిపారు. క్రీడల్లో విజయం సాధించిన వారికి ఏ విశ్వవిద్యాలయం ఇవ్వని విధంగా మన విశ్వవిద్యాలయం 10 నెలలు రూ. 10 వేల స్కాలర్‌షిప్, రూ. 30 వేల నగదు బహుమతి, ప్రతి సెమిస్టర్ అంతిమ పరీక్షలలో 20 శాతం గ్రేస్ మార్కులు కలుపుతుందని తెలియజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ జి రవీంద్రనాథ్ మాట్లాడుతూ క్రీడల ద్వారా ఆరోగ్యం, సంపద కూడా వస్తుందని, అందరూ వాటిని ఉపయోగించుకోవాలని అన్నారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో బంగారు పతకం సాధించిన శివరామకృష్ణయాదవ్‌ను సన్మానించారు.

ఇ-క్రాప్ బుకింగ్‌పై అవగాహన

వల్లూరు : రైతు వేసిన పంటకు తప్పనిసరిగా ఇ-క్రాప్ బుకింగ్ నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, రెవెన్యూ సిబ్బంది చూడాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ.వి. నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు రెవెన్యూ సిబ్బందికి ఈక్రాప్ నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదుకు, రైతు భరోసా, మద్దతు ధరకు పంట అమ్మడం, పంట నష్టం పంటల బీమా ముడిపడి ఉందని తెలిపారు అగ్రికల్చర్ అసిస్టెంట్ రెవెన్యూ సిబ్బంది కలిసి గ్రామాల్లో పర్యటించి ఈ క్రాప్ నమోదు చేయాలని తెలిపారు. మండల సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు ఈ క్రాఎక్ సహకరించి ఎటువంటి తప్పులకి తావు లేకుండా పూర్తి చేయాలని సూచనలను ఇచ్చారు. మండల వ్యవసాయ అధికారిని సాయి జ్యోతి మాట్లాడుతూ మండలంలో శనగ 3126 , మినుము 836 , కుసుమ 214, వరి 183 హెక్టార్లలో పంట సాగు చేశారని అన్ని పంటలకు ఈ క్రాప్ నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఈ క్రాప్ కో- ఆర్డినేటర్ వెంకటేష్ , ఎఎస్ఒ పద్మావతి , వ్యవసాయ విస్తరణ అధికారులు, విఎఎలు, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

నేడు స్టూడెంట్ ఫెస్ట్

ప్రజాశక్తి - కడప అర్బన్

స్టూడెంట్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న పాస్టర్ ఆనంద్ రాజ్

క్రిస్మస్ ముందస్తు వేడుకల్లో భాగంగా ఈనెల 21న సిఎస్ఐ స్కూల్ ఆవ రణలో స్టూడెంట్ ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు బేయేంబా చర్చి పాస్టర్ ఎ.ఆనంద్ రాజ్ తెలి పారు. మంగళవారం చర్చిలో స్టూడెంట్ ఫెస్ట్ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో, క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం అలవర్చుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థుల గమ్యానికి ప్రొఫెసర్ ప్రసాదరావు సూచనలు ఇస్తారని చెప్పారు. బుధవారం సాయంత్రం ఐదు గంటలకు స్టూడెంట్ ఫెస్ట్ ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో చర్చి సభ్యులు చంద్రశేఖర్, ప్రసాదరావు, డేవిడ్, కాంతయ్య, ఏలియాస్ పాల్గొన్నారు.

పోలీసు అభ్యర్థుల వయోపరిమితి పెంచాలి

బద్వేలు : రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల సంఖ్యను పెంచాలని, అభ్యర్థుల వయోపరిమితిని, పరీక్ష సమయం గడువు పెంచాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, తెలుగు యువత కడప జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్‌బాష డిమాండ్ చేశారు. మంగళవారం డివైఎఫ్ఐ తెలుగు యువత యువజన సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులు నాలుగు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పోలీస్ నోటిఫికేషన్ వల్ల తీవ్ర నిరాశకు గురయ్యారని వారన్నారు. ప్రతి ఏటా నోటిఫికేషన్ ఉంటుందని మాట ఇచ్చి ఇప్పుడు మడమ తిప్పడం ఏమిటని వారన్నారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గతంలో కానిస్టేబుల్ అభ్యర్థులకు వయోపరిమితిని పెంచాలని ఆందోళన చేస్తే వారిపైన అక్రమ కేసులు బనాయించారన్నారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి వయోపరిమితి ఐదు సంవత్సరాలు పెంచి, పరీక్షలు ఒక నెల వాయిదా వేయాలని లేనిపక్షంలో అన్ని యువజన సంఘాలను మరియు నిరుద్యోగులను కలుపుకొని ఆందోళన పోరాటం ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. సమావేశంలో డివైఎఫ్ఐ నాయకులు ప్రవీణ్ కుమార్, తెలుగు యువత నాయకులు ఎస్.కె రఫీ పాల్గొన్నారు.

లక్ష్మీరెడ్డిని సన్మానించిన సురేష్


లక్ష్మీరెడ్డిని సన్మానిస్తున్న సురేష్

కడప అర్బన్ : టిడిపి సీనియర్ నాయకులు ఆలం ఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డిని ఆ పార్టీ క్రిస్టియన్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.పి. సురేష్ సన్మానించారు. మంగళవారం నగరంలోని బాలికల జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న లక్ష్మీరెడ్డి కార్యాలయంలో శాలువా, స్వీట్స్ అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో పదవీ రావడానికి సహకరించిన టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్ బాబు, లక్ష్మి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు చేసింది ఏమీ లేదు

ఇదేంఖర్మ కార్యక్రమంలో టిడిపి నాయకులు

కడప అర్బన్ : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్ప డిన ప్పటినుంచి ప్రజలకు చేసింది ఏమీ లేదని తెలుగుదేశం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి అన్నారు మంగళవారం నగ రంలోని 44వ డివిజన్ టిడిపి ఇన్ ఛార్జి ఖాజాపీర్ ఆధ్వర్యంలో ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న మోసాలు, అన్యాయాలు, అక్రమాలు, అరాచకాలు, దారుణాలు గురించి ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి కడప నియో జకవర్గం ఇన్‌చార్జ్ వి. ఎస్. అమీర్ బాబు, నాయకులు గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, నగర అధ్యక్షులు శివకొండ రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, జయకుమార్, కొమ్మలపాటి సుబ్బరాయుడు, జియావుద్దీన్, ఎం.పి. సురేష్, సయ్యద్ ఖాజాముద్దీన్, రెహమాన్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

రిజిస్ట్రార్‌కు అభినందనలు

కడప : యోగి వేమన విశ్వవిద్యాలయ నూతన కులసచివులుగా బాధ్యతలు చేపట్టిన ఆచార్య వై. పి.వెంకట సుబ్బయ్యను మంగళవారం ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం (జి.సి.టి.ఏ) ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు డాక్టర్ శశికాంత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లెఫ్టినెంట్ డాక్టర్ నీలయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి డా. పి రామకృష్ణ, వృక్షశాస్త్ర అధ్యాపకులు వాసు బాబు పాల్గొన్నారు.

రూ.4 లక్షలతో బస్ షెల్టర్ ఏర్పాటు
- నేడు ఎమ్మెల్యేచే ప్రారంభం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని లక్ష్మీపేట రోడ్డు వద్ద మైదుకూరు-ప్రొద్దుటూరు ప్రధాన రహదారిపై గ్రామానికి చెందిన ద్వార్శల కొండారెడ్డి రూ.4 లక్షల నిధులతో నిర్మించిన బస్ షెల్టర్‌ను బుధవారం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ప్రారంభించనున్నారు. లక్ష్మీపేటలో ద్వార్శల కొండారెడ్డి సొంత నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ శ్రీమంతుడుగా నిలుస్తున్నారు. అర్చి నిర్మాణం, బాడీ ఫ్రీజర్ అందుబాటులో ఉంచారు. కరోనా సమయములో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ, పేద విద్యార్థులకు ఆర్థికసాయం చేస్తున్నారు. ధ్యాన మందిరం నిర్మాణం, లక్ష్మీపేటలో మొక్కల పెంపకం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, సోలార్ వీధిలైట్లు ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు. రూ.20 లక్షలు లక్ష్మీపేటకు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తున్నారు. ద్వార్శల కొండారెడ్డికి సర్పంచు కర్నాటి శ్రీవిద్య, సామాజిక కార్యకర్త ద్వార్శల వెంకటసుబ్బారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

బస్ షెల్టర్ (ఇన్‌సెట్) దాత ద్వార్శల కొండారెడ్డి

ప్రతిభను వెలికి తీసేందుకే సైన్సు ఫెయిర్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు బాలాజీ హైస్కూల్ డైరెక్టర్ బైరెడ్డి రవీంద్రారెడ్డి తెలిపారు. స్థానిక బాలాజీ హైస్కూల్‌లో మంగళవారం మొబైల్ కమ్యూనికేషన్‌పై సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో తమ పాఠశాలలో టింకరింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ల్యాబ్‌లో ఉన్న పరికరాలను ఉపయోగించి విద్యార్థులు చేసిన కృత్యాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. పరిశోధనలపై ప్రతి విద్యార్థి దృష్టి సారిస్తే భవిష్యత్‌లో మంచి సైంటిస్టులుగా రాణిస్తారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సూర్యమిత్ర, ఎఒ ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయులు షబానా, తస్లీమా, ప్రసాద్, సీనియర్ ఉపాధ్యాయులు భరత్, ఖాసీం, రుషి, బాషా, హేమలత విద్యార్థులను అభినందించారు.

కృత్యాలను పరిశీలిస్తున్న డైరెక్టర్ బైరెడ్డి రవీంద్రారెడ్డి

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

నవరత్నాల్లో భాగంగా పేదలకు మంజూరైన జగనన్న ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ కృష్ణయ్య అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. మంగళ వారం పురపాలక పరిధి లోని జగనన్న హౌసింగ్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ నాణ్యత కలిగి ఉండాలన్నారు. క్యూరింగ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. హౌసింగ్ డిఇ బాల గంగన్న, హౌసింగ్ ఎఇ సంజీవ రాయుడు, సచివాలయం ఇంజినీర్లు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణయ్య

నేడు మైదుకూరులో రక్తదాన శిబిరం : ఎమ్మెల్యే

చాపాడు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మైదుకూరు నియోజకవర్గంలో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సభాభవనంలో మంగళవారం ఆయన నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం మొక్కలు నాటే కార్యక్రమం, రక్తదాన శిబిరం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో ఎంపిపి లక్ష్మయ్య, పార్టీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి ఎస్ఆర్ బాల నరసింహారెడ్డి, నాయకులు జె.శాంతరాజు, ఎల్.జయరామిరెడ్డి, ఎస్.మహేశ్వర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ర్యాలీకి తరలిరండి : చైర్మన్

మైదుకూరు : సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం పోరుమామిళ్ల రోడ్డులోని అంకాలమ్మ గుడి ప్రాంగణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు పూర్తయినట్లు మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు. అంకాలమ్మ దేవాలయం దగ్గర భారీ ర్యాలీ ప్రారంభమై ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో ఉన్న రాజశేఖరరెడ్డి విగ్రహం వరకు కొనసాగుతుందని తెలిపారు.

'ప్రయివేట్' ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

ప్రొద్దుటూరు : ప్రయివేట్ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ప్రయివేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గద్దం రాజు కోరారు. ఆ మేరకు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో దాదాపు వెయ్యి ప్రయివేట్, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలున్నాయని తెలిపారు. ఇక్కడ పనిచేసేవారికి చట్టబద్ధ వేతనాలు అందడంలేదన్నారు. పి.ఎఫ్, గ్రూప్ ఇన్సూరెన్స్, గ్రాట్యుటీ వంటివి అమలు కావడంలేదన్నారు. పాఠశాలల సమయపాలన పాటించడం లేదని అకడమిక్ క్యాలెండర్ ప్రకారం సెలవులు ఇవ్వడంలేదని ఆయన వివరించారు. సిబ్బందిని తీసుకునే సమయంలో త్రిమెన్ కమిటీ ద్వారా సెలెక్ట్ చేసి నియామకపత్రం ఇవ్వాలనే చట్టం ఉందన్నారు. వీటిని అమలు చేయించాల్సిన బాధ్యత అధికారులదని ఆయన తెలిపారు. జిల్లాలో ఎక్కడా కనీస నిబంధనలు పాటించడంలేదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

విద్యుదాఘాతంతో వృద్ధురాలు మృతి

చాపాడు : మండలంలోని కుచ్చుపాప గ్రామానికి చెందిన కానాల కాశమ్మ (71) మంగళవారం విద్యుత్ షాక్ తగిలి మృతి చెందారు. ఆమె బంధువులు అందించిన వివరాల ప్రకారం.. కానాల వెంకటసుబ్బారెడ్డి ఇంటి ఆవరణలో పెరటి తోటలో వీర చెట్టు విద్యుత్ వైరుకు అల్లుకొని ఉండగా.. కాశమ్మ కూరగాయలు కోసుకునే సందర్భంలో షాక్‌కు గురైంది. చికిత్స నిమిత్తం తరలించే ప్రయత్నంలోపే ఆమె మృతి చెందినట్లు గుర్తించారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

మట్కా బీటర్లు అరెస్టు

కడప అర్బన్ : చిన్నచౌక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉక్కాయపల్లె డంపింగ్ యార్డ్ వద్ద పోలీసులు ముగ్గురు మట్కా బీటర్లను అరెస్టు చేసినట్లు డిఎస్‌పి వెంకటశివారెడ్డి తెలిపారు. డిఎస్‌పి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిన్నచౌక్ సిఐ శ్రీరామ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎస్ఐలు అమర్నాథ్‌రెడ్డి, రోషన్ సిబ్బందితో దాడి చేశారన్నారు. వీరి వద్ద నుంచి రూ.42 వేల నగదు, ఐదు మట్కా స్లిప్పులు, మూడు బాల్ పెన్నులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. అరెస్టయినవారిలో షేక్ మహబూబ్ బాషా, షేక్ అబ్దుల్ హమీద్, షేక్ అఖ్తాబుల్ ఉన్నారని పేర్కొన్నారు. తాలూకా పోలీస్‌స్టేషన్ పరిధిలో 14మంది జూదరులను అరెస్టు చేసి, వారివద్ద నుంచి రూ.1, 20,200, 13సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో సిఐ ఉలసయ్య, ఎస్ఐలు రామకృష్ణ, తాహిర్‌హుస్సేన్ పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

కొండాపురం : మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని కొండాపురం పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. వివరాలిలా ఉన్నాయి.. చౌటపల్లి గ్రామానికి చెందిన విశ్వనాథ్ అనే వ్యక్తి కొంతకాలంగా ప్రభుత్వం సరఫరా చేసే బియ్యాన్ని అక్రమ మార్గాల ద్వారా సరఫరా చేస్తూ అనేక పర్యాయాలు పోలీసులకు పట్టుబడ్డాడు. అయినా మార్పు రాలేదు. మంగళవారం తన ఆటోలో రేషన్ బియ్యాన్ని తరలిస్తూ ఉండగా పట్టుకున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

'ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలి'

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటీయూ అనుబంధం) జమ్మలమడుగు పట్టణ మహాసభకు సంబంధించి మంగళవారం స్థానిక మూడు రోడ్ల నుంచి ఆర్అండ్‌బి అతిధిగృహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మోటరు వాహన చట్టాన్ని తీసుకొచ్చి ఆటో కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. పొరపాటున లైసెన్సు లేకపోతే రూ.5వేలు జరిమానా విధిస్తున్నారన్నారు. లైసెన్సు తీసుకుందాం అంటే వేల రూపాయలు చలానాలు పెంచి కార్మికులను వేధిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.10వేలు ఇస్తున్నామని గొప్పలు చెబుతున్నా.. ఫైన్‌ల రూపంలో ఎఫ్‌సి, ఇన్సూరెన్స్ పేరుతో సంవత్సరానికి ఇరవై వేల రూపాయలు దాకా వసూలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని ఆయన కోరారు. సిఐటియు ఏరియా ఉపాధ్యక్షులు వీరనాల శివ నారాయణ మాట్లాడుతూ ఆటో కార్మికులు ప్రజా రవాణాలో కీలక భాగమన్నారు. వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ర్యాలీ అనంతరం మహాసభ అర్అండ్‌బి అతిథిగృహంలో కమిటీ సమావేశం దాసు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్‌కుమార్, ఆటో వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు దాసరి విజయ్, కార్యదర్శి దాసు, అవాజ్ పట్టణ పట్టణ అధ్యక్షులు కొట్టల మహబూబ్ బాషా, ఆటో నాయకులు ప్రసాద్ రెడ్డి, రాజు, అబ్రహం, ఆదాము, నరేంద్ర, ఉస్సేన్ వలి, సబహాన్, రవి పాల్గొన్నారు.

జమ్మలమడుగులో నిర్వహిస్తున్న ఆటో ర్యాలీ, నినాదాలు చేస్తున్న సత్యనారాయణ, నాయకులు, ఆటో కార్మికులు

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి - ముద్దనూరు

పురుగులు, తెగులు ఆశించి పంటలు దెబ్బతిని నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రాజుల గురువాయపల్లె, పెనికెలపాడు గ్రామాల్లో ఖరీఫ్, రబీలో సాగుచేసిన పత్తి, మినుము, శనగ పంటలను మంగళవారం ఎమ్మెల్యే, రాష్ట్ర ఉద్యాన శాఖ సలహాదారు ప్రసాద్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరావు పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి రైతుకు న్యాయం చేస్తామన్నారు. ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అనేక రకాల సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ రబీలో అన్ని పంటలను సిబ్బంది తప్పనిసరిగా పంట నమోదు చేయాలన్నారు. సాగు చేసిన పంటలను మాత్రమే రైతులు నమోదు చేయించుకోవాలన్నారు. పంటల పరిశీలనకు శాస్త్రవేత్తలు వస్తారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి మునిరాజారెడ్డి, మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, వైసిపి నాయకులు శంకరరెడ్డి, ఎడిఎ వెంకటసుబ్బయ్య, ఎఒ వెంకట కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

చెట్లు మానవ మనుగడకు సోపానాలు

ప్రజాశక్తి - మైదుకూరు

చెట్లు మానవాళి మనుగడకు మెట్లు అని ఎమ్మెల్యే ఎస్.రఘు రామిరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక జోసఫ్‌పేట ఆర్‌సిఎం ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వేప, రావి మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం ఆర్‌సిఎం చర్చి ఫాదర్‌తో మాట్లా డుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చర్చి ఫాదర్ సురేష్ స్కూల్ ఆవరణలోనికి బద్వేల్-మైదుకూరు మెయిన్ రోడ్డు గుంతల మయమైందన్నారు. కొత్త రోడ్డు నిర్మించాలని కోరారు. స్కూల్లో సిసి రోడ్డు ఎత్తు అవడం వల్ల వర్షపునీరు నిలుస్తోందని, సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. చర్చి ఫాదర్ ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర, మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణరెడ్డి, మహిళా అధ్యక్షురాలు పల్లపోతుల కిరణ్మయి, వనిపెంట ఫారెస్ట్ డిఆర్‌ఒ శ్యాంసుందర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

మొక్క నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ముద్దనూరు : పర్యావరణ పరిరక్షణకు, మానవ జాతి మనుగడకు మొక్కలు నాటాలని సిఐ మోహన్‌రెడ్డి, అటవీశాఖ డిప్యూటీ ఎఫ్ఆర్ఒ చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. పులివెందుల రహదారిలోని నల్లబల్లె సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో మంగళవారం జగనన్న పచ్చతోరణంలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, కరెస్పాండెంట్ అమర్ చక్రధర్‌రెడ్డి, అటవీశాఖ ఎఫ్‌బిఒలు రత్నరాజు, సుబ్బారాయుడు, నారాయణ్ స్వామి, పద్మనాభయ్య, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువులకు గండి దురదృష్టకరం : టిడిపి

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి నాయకుల స్వార్థ రాజకీయాల కోసం చెరువులకు గండి కొట్టడం దురదృష్టకరమని ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రారెడ్డి ఆరోపించారు. మండలంలోని అలవలపాడు, నాగూరు చెరువులకు గండి కొట్టారని మంగళవారం ఆయన రైతులు, టిడిపి నాయకులతో కలిసి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన ప్రజా వేదిక కూల్చివేతలతోనే ప్రారంభమైందన్నారు. నీటితో కళకళలాడుతున్న నాగూరు, అలవలపాడు చెరువుల్లో మట్టిని తరలించేందుకు వైసిపి నాయకులు గండ్లు కొట్టడం దుర్మార్గమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. చెరువులోని నల్ల మట్టిని గిడ్డంగివారిపల్లి వద్ద నిర్మించే చెరువుకు తరలించడానికి ఇలా చేయడం మంచిదికాదన్నారు. చెరువులోని మట్టిని తరలించుకుపోయేందుకే వైసిపి నాయకులు కుట్ర పన్నారని విమర్శించారు. పార్టీలకతీతంగా అలవలపాడు, నాగూరు గ్రామస్తులు ముందుకొచ్చి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. 24 గంటల్లో చెరువుల గండ్లను అధికారులు పూడ్చకపోతే హైకోర్టుకు వెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారథిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు బాలస్వామి రెడ్డి, తుపాకుల గంగిరెడ్డి, నాయకులు మహమ్మద్, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, మాజీ జడ్‌పిటిసి శివమోహన్‌రెడ్డి, రాఘవరెడ్డి, వెంకట్రామిరెడ్డి, మైసూరారెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటయ్య, ఈశ్వరయ్య, డక్కా రమేష్, రైతులు పాల్గొన్నారు.

నాగూరు చెరువుకు గండి కొట్టిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ, నాయకులు

పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ చేయాలి

దీక్ష చేస్తున్న మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు జంగాల మునిస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మంగళవారం మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు అంబేద్కర్ విగ్రహం దగ్గర మహాదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జంగాల మునిస్వామి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తక్షణమే వర్గీకరణ విషయంలో చొరవచూపి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలన్నారు. లేనిపక్షంలో మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ దీక్షకు సమతా దళిత్ యూనిటెడ్ కమిటీ అధ్యక్షులు సిజె సైమన్, జమ్మలమడుగు మున్సిపల్ వైస్ చైర్మన్ మంగదొడ్డి సింగరయ్య సంఘీభావం తెలపడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో మహజన సోషలిస్టు పార్టీ సీనియర్ నాయకులు కోట సుబ్బయ్య, మద్దికేది గంగులయ్య (ముద్దనూరు), పాపోడు, ముద్దనూరు హరికృష్ణ, గొల్లపల్లి రాముడు, కల్లుట్ల శివరం, ఉప్పలపాటి రామకృష్ణ, ఊసేన్ రాజు, గోరిగనూరు చెన్నప్ప, గడ్డం రాముడు, జంగాలపల్లి ప్రకాశం, బాలస్వామి, గోరిగనూరు బాలన్న పాల్గొన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మహజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు చిన్నయ్య డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఆఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు బాల ఓబయ్య పాల్గొన్నారు. అనంతరం ఎస్‌సి వర్గీకరణ కోరుతూ ర్యాలీగా వెళ్లి ఆర్‌డిఒ శ్రీనివాసులుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు పుల్లన్న, నాగన్న, దస్తగిరి, శ్రీనివాసులు, బ్రహ్మయ్య, నాగరాజు, ఓబులేసు, రవీంద్ర, రమణయ్య, లక్ష్మీనారాయణ, శంకర్, చంద్రరాయుడు, మునయ్య, పెద్దులయ్య, పుల్లయ్య, శివలింగమయ్య, చిన్న లాలు, రామాంజనేయులు, పెద్ద ఓబులేసు, గురుశేఖర్, రాముడు పాల్గొన్నారు.

సిఎం జగన్‌ను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించండి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ముఖ్యమంత్రి వైస్ జగన్‌ను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని వైసిపి తొండూరు మండల ఇన్‌ఛార్జి వైఎస్ మదన్ మోహన్‌రెడ్డి కోరారు. స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో మంగళ వారం జగన్ ముందస్తు జన్మదిన వేడుకలను మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేశారు. అక్కడ ఏర్పాటుచేసిన కేక్‌ను ఆయన విద్యార్థి శ్రావణిచే కట్ చేయించారు. ముందుగా వైఎస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ శ్రీ రంగనాథ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెంకటసుబ్బయ్య, ఓటూర్ రసూల్, డాక్టర్ నాయక్, రాజు కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

పండ్లను అందిస్తున్న వైఎస్ మనోహర్ రెడ్డి

వైసిపి నాయకుల ఆధ్వర్యంలో దుస్తులు, పండ్లు వితరణ

పట్టణంలోని పలుచోట్ల వైసిపి నాయకులు ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు వేడుకలను ముందస్తుగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పురపాలక ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్ పేదలకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి కౌన్సిలర్ కిషోర్, ఖాదర్‌బాషా, నాయకులు ఉన్నారు.

క్రీడల్లో విద్యార్థులు రాణించాలి

వేంపల్లె : చదువుతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులు ప్రతిభ కనబరచాలని జడ్‌పిటిసి రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, ఎంపిపి లక్ష్మి గాయత్రి సూచించారు. సిఎం పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం మండలస్థాయి కబడ్డీ పోటీలను స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆటస్థలంలో వారు ప్రారంభించారు. కార్య క్రమంలో సివిల్ సప్లయ్ డైరెక్టర్ షబ్బీర్‌వలి, దేవస్థానం చైర్మన్ వెంకటేష్, హెచ్ఎం విజయకుమారి, పీడీ రాజశేఖర్, తేజేంద్ర, పద్మా రాజ్‌కుమార్, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, విద్యార్థులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన పిఆర్

పెద్దముడియం : సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం గుండ్లకుంట బాలయోగి విద్యా మందిరంలో మాజీ మంత్రివర్యులు పొన్నపరెడ్డి రామసుబ్బారెడి, స్కూల్ యాజమాన్యం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో పొన్నపరెడ్డి గిరిధర్‌రెడ్డి, కామేశ్వర్‌రెడ్డి, గుండ్లకుంట వైసిపి నాయకులు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - లింగాల

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం జగన్ బర్త్ డే కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ముగ్గుల పోటీలో విజేతలకు మొదటి బహుమతిగా రూ.3,000, రెండవ బహుమతిగా రూ.2,000, మూడో బహుమతిగా రూ.1,000, ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. కడప పార్లమెంటు సెక్రెటరీ చంద్రశేఖర్‌రెడ్డి సొంత ఖర్చుతో 320 మంది విద్యార్థులకు కంబాక్సులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి అమృత, మాజీ ఎంపిపి సుబ్బారెడ్డి, సర్పంచు అనిల్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

రాష్ట్ర నమ్మక ద్రోహ దినంగా ప్రకటించాలి : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

ముఖ్యమంత్రి జగన్ అన్ని వర్గాల ప్రజలను నమ్మించి మోసగించాడని, ఆయన పుట్టిన రోజు ఈనెల 21ని రాష్ట్ర నమ్మక ద్రోహ దినంగా ప్రకటించాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి ప్రభుత్వానికి విన్నవించారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిఎం జగన్ అన్ని ప్రాంతాలను, అన్ని వర్గాలను, ఆయా రంగాల ప్రజలను, రైతులను, ఉద్యోగులను నమ్మించి మోసగించారన్నారు. ప్రత్యేకహోదా కల్పించి ఉద్యోగాల విప్లవం తెస్తామని చెప్పి ఖాళీగా 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేసినట్లు తెలిపారు. జాబ్ క్యాలెండర్‌ను కూడా విడుదల చేయలేదని విమర్శించారు. మద్యపాన నిషేధాన్ని అమలు చేయలేదన్నారు. 25 లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పి మూడున్నర సంవత్సరాలైన 25 వేల ఇళ్లు కూడా నిర్మించలేదని విమర్శించారు. అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పి, నిధులు విడుదల చేయకుండా జలయజ్ఞాన్ని నిర్వీర్యం చేసినట్లు తెలిపారు.

చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జమ్మలమడుగు మున్సిపాలిటీని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణ శివారులో ఉన్న కంపోస్ట్ యార్డ్‌లో మంగళవారం క్యూబ్ బయో ఎనర్జీ ద్వారా ఘన వ్యర్థాలను శానిటరీ ఇన్‌స్పెక్టర్ నూర్‌బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా నూర్‌బాషా మాట్లాడుతూ బయో ఎనర్జీ ద్వారా తడి చెత్తను కుళ్లింపజేసి సేంద్రియ ఎరువుగా మార్చి ఆ ప్రాంత రైతులకు కిలో మూడు రూపాయలు చొప్పున విక్రయిస్తున్నామన్నారు. అలాగే పొడి చెత్తను జమ్మలమడుగు మున్సిపాలిటీ వాహనం ద్వారా రీ సైక్లింగ్‌కు దాల్మియా సిమెంట్ కర్మాగారానికి పంపిస్తున్నామని పేర్కొన్నారు. అపకారి అయిన చెత్తను తిరుపతిలోని ప్రాసెసింగ్ యూనిట్‌కు తరలిస్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

క్యూబ్ బయో ఎనర్జీ యంత్రాలను పరిశీలిస్తున్న నూర్‌బాషా

డెంగీ కేసు నమోదు

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మల్లేపల్లె సబ్‌సెంటర్ పరిధి దళితవాడలో డెంగీ కేసు నమోదైనట్లు తెలియడంతో బ్రహ్మంగారిమఠం వైద్యాధికారి పలనీరాజ్ మంగళవారం గ్రామాన్ని సందర్శించారు. బాధిత కుటుంబం వద్దకెళ్లి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రజలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిహెచ్ఒ సాంబశివారెడ్డి, సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ, హెల్త్ సూపర్‌వైజర్ పుష్పరాజ్, హెల్త్ అసిస్టెంట్ మాధవ నాయుడు, ఎఎన్ఎం నర్సమ్మ, ఆశ వర్కర్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని హనుమనగుత్తి పంచాయతీ పరిధిలోని బిస్మిల్లాబాద్ గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో డ్రయినేజీ వ్యవస్థ లేక రోడ్లపైనే మురుగు నీరు ప్రవహిస్తోందని, దోమల బెడద ఎక్కువై రోగాలపాలవుతున్నామని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అక్కడే ఉన్న సంబంధిత అధికారులకు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. నూతన రోడ్లు వేయాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, ఎంపిడిఒ సూర్యనారాయణ రెడ్డి, సిఐ మంజునాథ రెడ్డి, సర్పంచు, ఎంపిటిసి, పార్టీ నాయకులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన : భూపేష్‌రెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి చదిపిరాల భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళ వారం ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాచర్లలో జరిగిన ఘటనను ఖండిస్తున్నామన్నారు. తెలుగు దేశం పార్టీ కార్యకర్తల మీద, ఇళ్ల మీద దాడులు చేయడం సమంజసం కాదన్నారు. వైసిపి పాలనలో ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని ఆయన విమర్శించారు. ఈ ప్రభుత్వంలో ఒక్క పల్నాడులోనే 16 మంది టిడిపి కార్యకర్తలను హత్య చేశారని ఆయన పేర్కొన్నారు. అధికారులు వైసిపి నాయకులకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో అమర్నాథ్‌రెడ్డి, వెంకటరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, దాడిశెట్టి శ్రీను, సుధీర్‌కుమార్ రెడ్డి, చెన్నయ్య, బాషా, బాబు, జూబ్లా నాయక్, ఉపేంద్ర, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భూపేష్‌రెడ్డి

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రొద్దుటూరు : విద్యార్థులు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అప్పుడే వారు చదువులో రాణించగలుగుతారని పట్టణ ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్ సూచించారు. స్థానిక బిసి కళాశాల బాలికల వసతిగృహంలో మంగళవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు. 36 మంది బాలికలకు వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిఐ సుబ్బారెడ్డి, వసతి గృహ అధికారి కృష్ణయ్య పాల్గొన్నారు.

మొక్కలను పెంచి కాలుష్యాన్ని నివారించాలి

వేంపల్లె : మొక్కలను విరివిరిగా పెంచి కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి సూచించారు. జగనన్న వన మహోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. నిర్వహించారు. జడ్‌పిటిసి, ఎంపిపి లక్ష్మి గాయత్రి, మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి మొక్కలు నాటి నీరు పోశారు. డిప్యూటీ రేంజర్ డివై గురప్ప మాట్లాడుతూ అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్నామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ యోగాంజీనేయులు, వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుల్‌రెడ్డి, అధ్యాపకులు మల్లేశ్వరమ్మ, శ్రీకాంత్‌రెడ్డి, కిరణ్మయి, ఫిజికల్ డైరెక్టర్ రాచవీటి తేజేంద్ర, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, అటవీ శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.